షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 25 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-



## అంతరిక్ష పరిశోధనల్లో పోటీ వద్దు

- ప్రపంచ దేశాలు అంతరిక్ష పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలి
- అన్ని దేశాలు కలిసి రోదసి పరిశోధనలు చేస్తే, భూమి మీద సమస్యలు ఉండవు
- సంపద అందరికీ సమానంగా అందకపోవడం వల్లే భూమి మీద సమస్యలు
- భారతీయ తొలి వ్యోమోగామి రాకేశ్ శర్మ

# ప్రజల వద్దకే పాలన


- అన్ని సమస్యలు మండలస్థాయిలోనే..
- ప్రజా సమస్యల పరిష్కారానికి మండల స్థాయిలోనే... ప్రణాళికలు
- మండల స్థాయిలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించేలా కార్యాచరణ సిద్ధం
- అన్ని సమస్యలు జిల్లా కేంద్రాలకు చేరడంతో సమస్యల పరిష్కారం త్వరగా కావడం లేదు.
- ప్రజల్లో దీనిపై నెగిటివిటీ రాకుండా ఉండేందుకు ప్రభుత్వం మండల స్థాయి సమస్యల పరిష్కారం కోసం అక్కడే ప్రజావాణి పెట్టేలా కార్యకరణ
- జిల్లా కేంద్రాలకు వచ్చి ప్రజావాణిలో సమస్యలు చెప్పుకునే బాధితులు.. అవే సమస్యలను మండల కేంద్రాల్లో అందజేయాలని సూచిస్తున్నారు ఉన్నతాధికారులు



హైదరాబాద్

బీఆర్ఎస్ హయాంలో ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లలో గ్రీవెన్స్ డే నిర్వహించేవారు. కాంగ్రెస్ వచ్చాక ప్రజావాణి పేరుతో అర్జీలు స్వీకరిస్తున్నారు. తొలినాళ్లలో ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భారీ ప్రచారం కల్పించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టరేట్లలో యథావిధిగా ఈ కార్యక్రమం జరుగుతోంది. గ్రీవెన్స్ డే పేరు మారింది కానీ, ప్రజావాణి వల్ల ఉపయోగం ఎంతుందనేది ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. అందుకే దీనిపై ఫోకస్ చేసిన ప్రభుత్వం మరింత పకడ్బంధీగా నిర్వహించేందుకు సిద్ధమైంది. కేవలం కలెక్టరేట్‌లకు పరిమితం చేయకుండా మండల స్థాయిలో కూడా అర్జీలు స్వీకరించేలా చర్యలు చేపడుతోంది. అన్ని సమస్యలు జిల్లా కేంద్రాలకు చేరడంతో సమస్యల పరిష్కారం త్వరగా కావడం లేదు. ప్రజల్లో దీనిపై

- మిగతా3లో




## ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు చేపట్టాలి

- ప్రపంచవ్యాప్తంగా శాంతి వర్ధిల్లిలాలి
- సంయుక్తంగా కలిసి ఉండడంలోనే మానవత్వం విజయం సాధిస్తుందని, యుద్ధ రంగంలో కాదు
- ప్రపంచ శాంతి, అభివృద్ధి కోసం .. ప్రపంచ సంస్థల్లో సంస్కరణలు కీలకం
- అన్ని విధాలుగా సహకరించడానికి భారతదేశం సిద్ధంగా ఉంది
- విజయవంతంగా మూడు రోజుల అమెరికా పర్యటన
- ఢిల్లీకి బయలుదేరిన ప్రధాని మోదీ



## నేనే అలాంటి వాడినైతే రూ.3000 కోట్లు నా జేబులో పడేవి

- అవినీతిపరుడైన వ్యక్తి వయో వృద్ధులకు ఉచిత తీర్థయాత్రల పథకాన్ని ప్రవేశపెడతాడా
- ఇంతకుముందు ఢిల్లీలో ఏడెనిమిది గంటల పాటు విద్యుత్ కోతలు ఉండేవి
- కానీ ఇప్పుడు నిరంతర విద్యుత్ అందిస్తున్నాం
- కేజ్రీవాల్ నిజాయితీపరుడని నమ్మితేనే ఓటు ఓటేయండి




## మరో నాలుగు రోజులు భారీ వర్షాలే

- హెచ్చరించిన వాతావరణశాఖ
- ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాలను ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం
- దానికి అనుబంధంగా సముద్రమట్టానికి సగటున 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం
- గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు

# రేవంత్ రెడ్డికి షాక్

- ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం..
- 18న విచారణకు హాజరు కావాలని రేవంత్ రెడ్డికి ఈడీ కోర్టు ఆదేశం
- నాంపల్లి కోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ
- విచారణకు మత్తయ్య మినహా మిగతా నిందితులు గైర్హాజరు
- విచారణకు గైర్హాజరు కావడంపై నాంపల్లి కోర్టు అసహనం




హైదరాబాద్

ఓటుకు నోటు కేసులో విచారణకు హాజరు కావాలని సీఎం రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నాంపల్లి కోర్టులో ఓటుకు నోటు కేసుకు సంబంధించి నేడు విచారణ జరిగింది. విచారణకు మత్తయ్య హాజరయ్యారు. రేవంత్ రెడ్డి సహా మిగతా నిందితులు విచారణకు గైర్హాజరయ్యారు. రేవంత్ రెడ్డితో పాటు ఉదయ్ సింహ, వేం కృష్ణ కీర్తన్, సండ్ర వెంకటవీరయ్య, సెబాస్టియన్ విచారణకు హాజరు కాలేదు. నిందితులు విచారణకు గైర్హాజరు కావడంపై నాంపల్లి కోర్టు అసహనం వ్యక్తం చేసింది. అయితే నేటి విచారణకు మినహాయింపు ఇవ్వాలని నిందితులు కోర్టును అభ్యర్థించారు. వారి అభ్యర్థనను కోర్టు అంగీకరించింది. అక్టోబర్ 16న విచారణకు హాజరు కావాలని రేవంత్ రెడ్డి సహా నిందితులకు కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటుకు నోటు ఈడీ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేసు విచారణకు హాజరు కావాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఆదేశాలు

- మిగతా3లో


# నేనే రాజు నేనే మంత్రి అంటూ 17 ఏళ్లుగా ఆ కూర్చి కే పరిమితమైన టేక్మా ల్ విద్యుత్తు శాఖ సబ్ ఇంజనీర్ అధికారి

**ఇది ఎక్కడో మారు మూల ప్రాంతంలో కాదు మెదక్ జిల్లా టేక్మాల్ మండల విద్యుత్ శాఖలో బదిలి ఎరుగని ఉద్యోగి**

**ఉద్యోగంలో ప్రమోషన్ లను తీసుకున్నా మండలాన్ని మాత్రం విడిచిపెట్టలేదు ప్రస్తుతం సబ్ ఇంజనీర్ గా కొనసాగుతున్నారు**


**ఉద్యోగి బదిలీ వద్దు సొంత మండలమే ముద్దు అంటూ పట్టు వదలని విక్రమార్కుని వలె సంపాదనే ధ్యేయంగా ఉన్నతాధికారులకు మామూళ్ల మత్తులో నిద్రపుచ్చి ముందుకు సాగుతున్న ఆ ఉద్యోగి తీరు**

**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి సెప్టెంబరు 24** ఉద్యోగికి బదిలీ అనేది సర్వసాధారణం. ఒకే చోట దీర్ఘకాలంగా పనిచేయడం అనేది సామాన్యమైన విషయం కాదు. ఐదారేళ్లకు ఒక సారి ప్రభుత్వం ఉద్యోగుల బదిలీల ప్రక్రియను చేపడతాయి. నిబంధనలకు లోబడి ఉద్యోగులు ఒక చోటు నుంచి మరో చోటికి వెళ్లాల్సి ఉంటుంది. ఏ శాఖ ఉద్యోగి అయిన ఎంత పెద్ద రాజకీయ పలుకుబడి ఉన్నా బదిలీలు సహజం కానీ గత 17 ఏళ్లుగా బదిలీ ఎరుగని ఉద్యోగి ఉన్నారంటే నమ్మరు ఇది నమ్మాలి అక్షరసత్యం. ఉద్యోగికి 5 ఏళ్ళు లేదా 6 ఏళ్లు బదిలీలు అవుతాయి. ఓ ఉద్యోగి 17 ఏళ్లు ఒకే చోట ఆ కుర్చి కే పరిమితం అయి రాజు నేనే మంత్రి నేనే అంటూ ఆదిపత్యం చేస్తున్న తీరు ఇది. ఇది ఎక్కడో మారు మూల ప్రాంతంలో కాదు మెదక్ జిల్లా టేక్మాల్ మండల విద్యుత్ శాఖలో బదిలీ ఎరుగని ఉద్యోగి లీలలు వెలుగు చూస్తున్న వైనమిది. స్టోర్ లో ఆపరేటర్ గా మొదలుకొని 2007లో జెఎల్ ఎం ఎఎల్ఎం లైన్ మెన్ గా లైన్ ఇన్స్పెక్టర్ గా విధుల్లో చేసిన పాపన్న పేటకు వెళ్లిన డిప్యూటేషన్ పై తిరిగి టేక్మాల్ లోనే విధులు నిర్వర్తిస్తూ డిప్లొమా తో సబ్ ఇంజనీర్ ఉద్యోగిగా మారారు. మండల ఇంచార్జి ఎఈగా బాధ్యతలు సైతం చేశారు. ఉద్యోగంలో ప్రమోషన్ లు తీసుకున్నా మండలాన్ని విడిచి పెట్టలేదు. ప్రస్తుతం సబ్ ఇంజనీర్ గా కొనసాగుతున్నారు. అంత వరకు బాగనే ఉంది. 2007 నుండి 2024 వరకు మండల కేంద్రమైన టేక్మాల్ లోనే విధులు నిర్వర్తిస్తున్నారు. బదిలీల నిబంధనలను తుంగలో తొక్కి 17 ఏళ్లుగా టేక్మాల్ లో ఆ కుర్చి కే పరిమితం అయి మండలంలో విద్యుత్ శాఖలో పెత్తనం చెలాయిస్తున్నాడని ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈయన తో పాటు పని చేసిన పలువురు ఉద్యోగులు బదిలీ అయి వివిధ మండలాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. గత ప్రభుత్వంలోని మండల నాయకులతో ఉంటూ బదిలీని తప్పించుకున్నారు. ప్రభుత్వం మార్పు కాగానే బదిలీ జరగ వద్దనే ఉద్దేశ్యంలోనే ఆయనకు అనుకూలంగా ఉన్న కొంత మంది నాయకులు అధికార పార్టీ తీర్థం పుచ్చుకోవడం లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడినే అంటూ మళ్లీ ఐదేళ్లు తనకు ఢోకా లేదనే భావాన్ని చూపుతున్నట్లు తెలిసింది. అంతా ఆయన మాముళ్ల మత్తు మహిమా మరీ ఈయన ద్వి పాత్రాభినయంలో ఉంటూ ఉద్యోగ విధులతో పాటు బినామీల పేరుతో కూడిన విద్యుత్తు కాంట్రాక్టర్ అవతారంలో వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయా లుగా కొనసాగిస్తూ వచ్చిన





దాంట్లో కాస్తో కూస్తో సంబంధిత అధికారులకు ముడుపులు అందజేస్తున్నారన్న విమర్శలు చాల వినిపిస్తున్నాయి. అధికార పార్టీకి చెందిన కొంత మంది పనులు చేయక పోవడంతో ఆ పార్టీల్లో ఆయనదే పెత్తనం ఈ పార్టీల్లోనూ కూడ ఆయనదే పెత్తనమా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది . గత ప్రభుత్వంలో నాయకులతో కలసి ఉంటూ బదిలీ కాకుండా చూసుకున్నారు ఇప్పుడు మళ్లీ ప్రభుత్వం మారగానే కొందరు నాయకుల అధికారుల సలహాలతో అధికార పార్టీ తీర్థం పుచ్చుకోవడం చూస్తుంటే అధికారులకు ఎన్ని ముడుపులు చెల్లిస్తున్నాడో అని గుసగుసలు వినిపిస్తున్నాయి ప్రభుత్వ ఉద్యోగులను బదిలీలు చేయక ఇబ్బందులు పడుతూ బదిలీలు చేయమని వేడుకుంటారు. కానీ ఈ ఉద్యోగి బదిలీ అసలు వద్దు సొంత మండలమే ముద్దు అంటూ పట్టు వదలని విక్రమార్కుని వలే ఉంటున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి నన్ను ఎవరు ఏమి చేయలేరు ప్రభుత్వ మే మాది అంటూ విర్రవీగుతున్నాడని ప్రజలు గుసగుసలాడుకుంటున్నట్టు సమాచారం



## సిద్ధిరామయ్యకు హైకోర్టులో ఎదురు దెబ్బ

- గవర్నర్ నిర్ణయాన్ని సమర్థించిన న్యాయస్థానం
- ముడా కేసులో కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు హైకోర్టు షాక్
- సెప్టెంబర్ 12న కేసు విచారణను పూర్తి చేసిన తర్వాత రిజర్వ్
- గవర్నర్ ఈ కేసును చట్ట ప్రకారం విచారించవచ్చు
- జస్టిస్ ఎం నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడి
- గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలి

# నియోజకవర్గ అభివృద్ధి కోసం తపన...

# ముందస్తు ప్రణాళికలతో కార్యాచరణ

**నియోజకవర్గ అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ...**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 24:** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కెపి వివేకానంద కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్ గాజుల రామారం సర్కిళ్ల పరిధిలో 93 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు 46 కోట్లతో చేపట్టనున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.





**లింక్ రోడ్లు తో ట్రాఫిక్ సమస్య పరిష్కారం....**

నగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా భూదేవి హిల్స్ నుంచి లెనిన్ నగర్ సూరారం జంక్షన్ నుంచి మెట్కానీగూడ మీద ఉషా ముల్లపూడి చౌరస్తా వరకు స్కందానగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు ఫాక్స్ సాగర్ రోడ్డు హెచ్ఆర్డిసిఎల్ తో సమన్వయం చేసుకుంటూ లింకు రోడ్డు పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

**చెరువుల సుందరీకరణ...**

చెరువుల సుందరీకరణలో భాగంగా పెద్ద చెరువు పరికిచెరువు ఫాక్స్ సాగర్ వెన్నెలగడ్డ చెరువులను అభివృద్ధి పరిచి హైదరాబాద్ నగరంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని పిక్నిక్ స్పాట్ లాగా తీర్చిదిద్దాలి.

**వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్ది ఉద్యానవనం లా తీర్చిదిద్దాలి...**

వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా ఉద్యానవనంలా మాదిరి తీర్చిదిద్దాలి. వైకుంఠ ధామాల అభివృద్ధిలో భాగంగా కళావతి నగర్, భగత్ సింగ్ నగర్ పద్మా నగర్ ఫేజ్ -2 అంబేద్కర్ నగర్ దేవేందర్ నగర్ చంద్రగిరి నగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్ అయోధ్య నగర్ వైకుంఠ దామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ లుగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతిస్మశాన వాటికను అభివృద్ధి కై వ్యయ ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపట్టాలి.

**వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టాలి...**

వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువల నిర్మాణం చేపట్టాలి.

**క్రీడా మైదానాలను అందుబాటులో ఉంచాలి...యువతను ప్రోత్సహించాలి...**

యువత విద్యకే పరిమితం కాకుండా శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయి. క్రీడాభివృద్ధి లో భాగంగా గాజుల రామారం ఎస్.ఆర్.నాయక్ నగర్ గోదావరి హెూమ్స్ (బ్యాడ్మింటన్ కోర్ట్) గాయత్రి నగర్ ఆర్.కె. లేఅవుట్ మిథిలా నగర్ లలో (బాస్కెట్ బాల్, వాలీబాల్) లను నిర్మించడంతోపాటు వీలైనన్ని క్రీడా మైదానాలలో వాకింగ్ వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలి.

**పార్కుల సుందరీకరణ తో మెరుగైన జీవన ప్రమాణం...**

నియోజకవర్గం లోని పార్కుల సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణాన్ని రూపొందించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలి. ఇందులో భాగంగా పార్కుల్లో వాకింగ్ ట్రాక్ లను ఓపెన్ జిమ్ ల నిర్మాణంతో పాటు పాత పార్కుల నిర్వహణకు చర్యలు చేపట్టండి.

**జంక్షన్ ల అభివృద్ధితో రహదారులకు ఆహ్లాదకరమైన రూపం...**

బాలానగర్ – నర్సాపూర్ ప్రధాన రహదారిలోని షాపూర్ నగర్ చౌరస్తా సూరారం చౌరస్తా కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గల చౌరస్తాలతో పాటు గాజుల రామారం చౌరస్తా జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ చౌరస్తాలను అభివృద్ధి పరచాలి.

**బతుకమ్మ ఘాట్ ల నిర్మాణంతో మరింత ఘనంగా పూల పండుగ...**

మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మ బండలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇలాంటి బతుకమ్మ ఘాట్లను నియోజకవర్గం లోని నీ ప్రాంతాలలో వీలైనన్ని చోట్ల నిర్మించి మహిళా సోదరీమణులకు అందుబాటులో తీసుకురావాలి.

**రహదారుల అభివృద్ధి... నియోజకవర్గ అభివృద్ధికి సూచిక...**

రోడ్ల అభివృద్ధికై ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జలమండలి శాఖ పూర్తిచేసిన డ్రైనేజీ తాగునీటి సరఫరా పైప్లైన్ రోడ్ రోడ్లను గమనించి వాటిని గుర్తించి తక్షణమే అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ శాఖతో సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని రోడ్ల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సూచిస్తుందని నియోజకవర్గంలోని ముఖ్య దారులైన జగద్గిరిగుట్ట – షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డు విస్తరణను 80 ఫీట్లకు విస్తరించడంతో పాటు రోడ్డులో 30 ఫీట్ల కల్వర్టు నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించాలని సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈఈలు లక్ష్మీ గణేష్ కిష్టప్ప డిఈ రూపాదేవి పాపమ్మ శిరీష ఏఈలు మల్లారెడ్డి కల్యాణ్ తిరుపతి స్వాతి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లంపేట లో అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి

**ఒంటి పై నగలు మాయం.. గొంతు నులుమి ఉండటం తో హత్య గా అనుమానం**

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 24:** షాపు నుండి ఇంటికి చేరుకున్న ఓ మహిళ కొంత సేపట్లోనే తన ఇంట్లో శవం అయ్యి కనిపించడం పలు అనుమానాలకు తావు నిస్తుంది.అయితే ఆమె ఒంటి పై ఉండాల్సిన బంగారు ఆభరణాలు మాయం అవటం తో ఇది దొంగల పనిగా పోలీసులు భావిస్తున్నారు. దుండిగల్ పిఎస్ పరిధిలోని మల్లంపేట లో నగల కోసం మహిళను హత మార్చిన ఘటన జరిగింది. కుత్బుల్లాపూర్ మల్లంపేట లో నివాసం ఉండే సత్యనారాయణ భార్య శారద(50)అనే మహిళ స్థానికంగా పాల వ్యాపారం నిర్వహిస్తుంది. ఎప్పటి లాగే సోమవారం పాల షాపు నుండి ఇంటికి చేరుకున్న శారద కొంత సేపటి తరువాత తన ఇంట్లో బెడ్ రూమ్ లో విగతజీవిగా పడి ఉంది. ఎంత సేపటికి ఆమె ఫోన్ లిఫ్ట్ చేయక పోవటం తో ఆమె కుమారుడు తన స్నేహితుడిని ఇంటి కి పంపి చూడమని కోరగా ఆమె గదిలో పడి ఉండటం చూసిన కుమారుడి స్నేహితుడు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి ఆమెను గమనించగా ఆమె ఒంటి పై నగలు కనిపించలేదు శారద ను హత్య చేసి ఒంటిపై ఉన్న బంగారం దోచుకెళ్లినట్లు అనుమానం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు దుండిగల్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు జరుపగా గుర్తు తెలియని వ్యక్తి వచ్చి వెళ్లినట్లు గుర్తించారు. వచ్చిన వ్యక్తి గొంతు నులిమి హత్య చేసి అనంతరం ఆమె ఒంటి పైన ఉన్న బంగారం దోచుకెళ్ళాడని దుండిగల్ పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శారద కుమారుడు సాయి వినయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





సంఘటనా స్థలాన్ని పరిశీలించిన మేడ్చల్ ఏసిపి చుట్టూ ప్రక్కల సిసి కెమెరాలు ద్వారా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్**



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 24:** స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24 డివిజన్ లో కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ రోడ్లపై చెత్తను శుభ్రం చేసి పారిశుధ్య కార్మికులు మున్సిపల్ సిబ్బంది కలిసి స్వచ్ఛత పై అవగాహన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ఉందని దీనివల్ల ప్రజారోగ్యం మెరుగ్గా ఉంటూ పరిసరాల పరిశుభ్రత వల్ల ఇలాంటి సీజన్ వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్ స్పెక్టర్ నారాయణ రెడ్డి వార్డు అధికారి జిడిగే శ్రీను మున్సిపల్ సిబ్బంది పార్టీల కార్మికులు కాలనీ వాసులు బాలమ్మ,స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి దసరా నవరాత్రి ఉత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 24:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పద్మశాలి కులొన్నతి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు వేరువేరుగా అభినందించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కోటి నవదుర్గ శరన్నవరాత్రుల అమ్మవారి ఆహ్వాన కరపత్రాన్ని అమ్మవారి సన్నిధిలో ఉంచి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జువ్వాడి నర్సింగ్ రావు లను ఈ ఉత్సవాలలో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించారు. అనంతరం కరపత్రానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ ఉపాధ్యక్షులు కటుకం వినయ్ కుమార్ ప్రధాన



కార్యదర్శి బండ్ల రవికుమార్ సహాయ కార్యదర్శి గోసికొండ కుమారస్వామి కోశాధికారి అందె రాజ్ కుమార్ కార్యవర్గ సభ్యులు ఎక్కల్ దేవి రామ చంద్రం పడాల గణేష్ అంగరి రామకృష్ణ, చెన్న శ్రీనివాస్ నల్ల ప్రశాంత్ గాజుల మధు యువత అధ్యక్షులు జక్కుల ప్రవీణ్ యువత కార్యవర్గం పద్మశాలి సంఘం సభ్యులు పూజారి శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ దేవస్థానం ఆధీనంలో గోశాల ఏర్పాటు చేసుకోవాలి

**...బ్రహ్మశ్రీ డాక్టర్ ధనుంజయ శాస్త్రి**



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 24:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో ప్రత్యేక గోశాలను ఏర్పాటు చేసుకుని తద్వారా వచ్చిన నెయ్యిని తిరుమల ప్రసాదంగా వాడాలని అఖిల భారత పద్మ బ్రాహ్మణ వేద పాఠశాల సంఘం జాతీయ అధ్యక్షులు బ్రహ్మ శ్రీ డాక్టర్ పాశికంటి ధనుంజయ శాస్త్రి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గోశాల ఏర్పాటు వలన ఎంతో మంది కార్మికులకు ఉపాధి దొరుకుతుందని చెప్పారు. మార్కెట్ రేటు ప్రకారం ఒక కిలో నెయ్యి ధర 1000 నుండి 1500 రూపాయలు పలుకుతుందని అలాంటిది 350 రూపాయలకు కిలో చొప్పున ఇవ్వటం పట్ల వాపోయారు. వేరే దేశం కంపెనీల నుండి నెయ్యి తెప్పించి హిందువుల మనోభావాలు దెబ్బతినేలా కల్తీ నెయ్యిని వాడిన నాటి టీటీడీ పై మండిపడ్డారు. కల్తీ నెయ్యి ప్రసాదంతో హిందూ ధర్మాన్ని బ్రష్టు పట్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ డే

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్(జాతీయ సేవా పథకం) డే ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేవా భావాన్ని పెంపొందించుకొని దేశ సేవలో పాలు పంచుకోవాలని కోరారు. దేశ సమైక్యత కోసం అందరం పాటుపడాలి అని అన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జూకంటి వెంకటేశ్వర్లు సీనియర్ అధ్యాపకులు రవీందర్ అంతయ్య అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





## మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్యకు ఘన సన్మానం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట గ్రామానికి చెందిన చిలుకు కిష్టయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైనందున ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిష్టయ్య ను ఎమ్మార్పీఎస్ మేడి పాపయ్య మాదిగ సంఘం నేతృత్వంలో శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యువకవి జర్నలిస్ట్ బైరపాక స్వామి ఎమ్మార్పీఎస్ నాయకులు సంగి స్వామి మాదిగ బైరపాక నాగరాజు మాదిగ బైరపాక సురేష్ మాదిగ బూపల్లి కేశవులు రాంచర్ల సిద్ధులు కందుల స్వామి పుట్టల కిష్టయ్య కంతి ఐలయ్య కాంగ్రెస్ నాయకులు సైదాపురం సురేష్ బోడ నరేష్ బోడ శ్రీకాంత్ పర్రె రమేష్ కర్రె అజయ్ చిలుకు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వ్యవహారంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న యువకుడు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 24:** ప్రేమ వ్యవహారం కారణంగా ఓ యువకుడు ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం సిద్ధిపేట జిల్లా చిట్యాల కు చెందిన పి సాంబమూర్తి కుమారుడు పి. సాయి కృష్ణ (23) చింతల్ లోని శ్రీనివాస నగర్ లో నివాసం ఉంటూ సూరారం లోని హెటిరో పరిశ్రమలు ఉద్యోగం చేస్తూ జీవనం జీవనం సాగిస్తున్నాడు. తాను నివాసం ఉంటున్న గదిలో మంగళవారం మధ్యాహ్నం సీలింగ్ ఫ్యాన్ కు లుంగీ తో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రేమ వ్యవహారమే ఆత్మహత్యకు కారణంగా తెలుస్తుంది. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బ్యాంకు సేవలపై అవగాహన కార్యక్రమం



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబరు 24:** భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండల కేంద్రమైన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఆర్థిక అక్షరాస్యత సాంకేతిక అక్షరాస్యత గురించి ఎం వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలపై ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా యోజన అటల్ పెన్షన్ యోజన సైబర్ మోసాల పట్ల నగదు రహిత లావాదేవీల పై మ్యాజిక్ షో ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ లక్ష్మారెడ్డి కళాశాల అధ్యాపకులు కళా జాతా బృందం సభ్యులు విజయ్ మెజీషియన్ రియాజ్ డోలు వాయిద్య కళాకారుడు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగెం గౌడ సంఘం అధ్యక్షునిగా సుధవేణి భూమయ్య ఎన్నిక



**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి సెప్టెంబరు 24:** కోరుట్ల మండలం సంగెం గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా సుధవేణి భూమయ్య ఉపాధ్యక్షునిగా పల్లి ప్రకాష్ డైరెక్టర్లుగా ఎం లింగం వి శ్రీహరి ఎస్ జలంధర్ పి లింగం ఎన్ సత్యనారాయణ ఎం కిషన్ పి రాములు ఆర్ గణేష్ లు ఎన్నికైయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు అభినందించారు.

## ఐలాపూర్ గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన జిల్లా పంచాయతీ అధికారి




**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి సెప్టెంబరు 24:** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం గ్రామంలోని జెడ్పి హెచ్ఎస్ స్కూల్ ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఓదెల రామకృష్ణ ఎంపిఓ కృపాకర్ కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామి గుడికి పది లక్షల ప్రొసీడింగ్స్ అందించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 24:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప (అల్లమయ్య)గుట్టలో గల శ్రీ అభయాంజనేయ స్వామి గుడికి మంజూరైన పది లక్షల రూపాయల విలువ గల టిటిడి ప్రొసీడింగ్స్ ను దేవాలయ కమిటీ సభ్యులకు అందించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇట్టి కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు

## ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎన్ ఎస్ ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 24:** జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణను శుభ్రపరిచి ఎన్ ఎస్ ఎస్ మోటో "నాట్ మీ బట్ యూ" ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గౌసూర్ రెహ్మాన్ ఎన్ ఎస్ ఎస్ పిఓ గంగా ప్రసాద్ అధ్యాపకులు నటరాజన్ హబీద్ శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం మోహిజుద్దీన్ స్వరూప సంధ్య వసుధ వంశీ ప్రశాంత్ రాజు శురిష్ అధ్యాపక బృందం కళాశాల బోధనేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గీతా కార్మికులకు రక్ష కాటమయ్య మోకు

### ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి సెప్టెంబరు 24:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య మోకులు తాళ్లు ఎక్కే గీతా కార్మికులకు రక్షణగా నిలుస్తాయని మెట్ పల్లి ఎక్సైజ్ సీఐ వినోద్ రాథోడ్ అన్నారు మంగళవారం మండలంలోని పెద్దా పూర్ గ్రామంలో కాటమయ్య సేఫ్టీ మోకు లపై అవగాహన సదస్సు జరిగింది ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గీత కార్మికులు ప్రతి ఒక్కరూ ఈ సేఫ్టీ మొక్కులను వాడి ప్రమాదాలను నివారించాలని కోరారు అనంతరం గీతా కార్మికులకు సేఫ్టీ మోకుల వాడకంపై శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్సై లక్ష్మణ్ కుమార్ సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చెట్ల చంద్రం గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గ అధ్యక్షులు ఏపూరి శ్రీనివాస్ గౌడ్ మెట్ పల్లి ఇబ్రహీంపట్నం మండలాల అధ్యక్షులు మామిడిపల్లి శ్రీనివాస్ గౌడ్ నేరెళ్ల సుభాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# జీవో 25 ను తక్షణమే రద్దు చేయాలి




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబర్:24:** జీవో 25 రద్దుకై సంఘాల కతీతంగా ప్రైమరీ స్కూల్ టీచర్ల సమావేశం జమ్మికుంట మండలంలోని ఎమ్మార్సీ నందు జమ్మికుంట ఇల్లందకుంట మండలాల్లో పనిచేస్తున్న ప్రైమరీ స్కూల్ టీచర్స్ సమావేశం ఏర్పాటు చేశారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు వస్తున్న పాఠశాలలో ఒకటి నుండి పది మంది విద్యార్థులు ఉంటే ఒక టీచర్ పదకొండు నుంచి అరువై మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు బోధించాలనే జీవో 25 ను తక్షణమే రద్దు చేయాలని విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ఐదో తరగతి వరకు ఐదు ఉపాధ్యాయ పోస్టులను మంజూరు చేయాలని ప్రతి ప్రాథమిక పాఠశాలకు పిఎస్ హెచ్ ఎం పోస్టులు మంజూరు చేయాలని ఎస్ జి టీ లకు తక్షణమే ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగించాలని నవంబర్ లో నిర్వహించే నాస్ పరీక్షల ఫలితాలపై కూడా ఈ జీవో ప్రభావం పడుతుందని పిఆర్ సి లో ఎస్ జి టీ లకు స్కూల్ అసిస్టెంట్ లకు ఉన్న వ్యత్యాసాన్ని ఈ పి ఆర్ సి లో తొలగించి ఎస్ జి టీ లకు న్యాయం చేయాలని మొదలైన డిమాండ్ లతో మంగళవారం రోజున సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈరోజు సాయంత్రం ఇల్లందకుంట జమ్మికుంట మండలాల్లోని ప్రైమరీ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడు పాల్గొనే విధంగా కార్యాచరణను రూపొందిస్తామని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమిల్ల బలరాం దబ్బెట రవీందర్ ఏ. శ్రీనివాస్ ఎం. నాగరాజు యం.డి రజాక్ పాషా జి .కుమారస్వామి డి .నాగరాజు కే .సమ్మయ్య విమ్ .శ్రీనివాస్ డి.దేవేందర్ ఎస్.సంపత్ బి.సారంగం ఏ. రాజిరెడ్డి డి. సాంబయ్య ఎస్.శ్రీధర్ జె.వీరస్వామి మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నూతన అధికారులు విధి నిర్వహణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి:






**సీపీ సుధీర్ బాబు ఐపిఎస్.**

**– ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి**

**షణ్ముఖ వెలుగు ఉప్పల్ ప్రతినిధి సెప్టెంబరు 24:** తెలంగాణ పోలీసు శాఖలో నూతనంగా ఎంపికై శిక్షణలో ఉన్న 56 మంది ట్రైనీ సబ్ ఇన్స్పెక్టర్ అధికారులకు కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో దిశానిర్దేశం చేశారు ఈ సందర్భంగా కమిషనర్ ట్రైనీ సబ్ ఇన్ స్పెక్టర్ అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థ యొక్క ప్రాధాన్యత గొప్పదనాన్ని వివరించి పలు విలువైన సూచనలు ఇచ్చారు. పోలీసు శిక్షణ జీవితంలో గొప్ప అవకాశం అని శిక్షణ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని శిక్షణాధికారులు అధ్యాపకులు నేర్పే అంశాలను శ్రద్ధాసక్తులతో నేర్చుకోవాలని సూచించారు. నూతన నేర న్యాయ చట్టాల పైన పూర్తి స్థాయి పరిజ్ఞానం అవగాహన పెంచుకోవాలని తద్వారా విధి నిర్వహణ సులభతరం అవుతుందని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం ద్వారా సమాజంలో వివిధ వర్గాల ప్రజలకు సత్వర న్యాయం అందించే గొప్ప అవకాశం లభిస్తుందని అది గొప్ప సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో నిబద్ధతతో వ్యవహరించాలని పౌరసేవల కు అంకితం కావాలని పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని సూచించారు. ప్రజలతో మమేకమై పని చేయాలని బాధితులు ధైర్యంగా స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా పని వాతావరణం ఉండాలని సూచించారు. సివిల్ వివాదాలకు దూరంగా ఉండాలని పోలీస్ స్టేషన్ కు వస్తే న్యాయం జరుగుతుందనే ఫ్రెండ్లీ పోలీసింగ్ భావనను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా పని చేయాలని కింది స్థాయి సిబ్బందితో స్నేహపూర్వకంగా మెలగాలని కలసికట్టుగా పని చేస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ ఇందిర ఎసిపి నరేందర్ గౌడ్, ఎసిపి రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి కాల్వ అంగన్ వాడి కేంద్రంలో పోషకాహార మహోత్సవాలు

**అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఇచ్చే బాలమృతాన్ని తప్పనిసరిగా తినిపించాలి సిడిపిఓ జ్యోత్స్న**



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి అడ్డ గూడూరు సెప్టెంబరు 24:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల పరిధిలో లక్ష్మీదేవి కాల్వ గ్రామంలో పోషణ మాసం సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో మోత్కూరు సీడీ పీఓ జ్యోత్స్న సూపర్వైజర్ మధురమ్మ పోషణ మాసంలో భాగంగా పోషకాహార ప్రదర్శనను పరిశీలించారు ఈ సందర్భంగా సిడిపిఓ జ్యోత్స్న మాట్లాడుతూ తాజా కూరగాయలు ఆకుకూరలు పండ్లు చిరుధాన్యాలు అంగన్వాడీ కేంద్రంలో అందించే బాలామృతము యొక్క ప్రాధాన్యత గురించి పిల్లలకు ఎంత మోతాదులో ఇవ్వాలి ఫ్రెక్వెన్సీ వెరైటీ గురించి వివరించడం జరిగింది చిరు ధాన్యాలు ప్రాముఖ్యత గురించి వివరిస్తూ చేతులు కడుక్కోవడం పరిసరాల శుభ్రత పాటించక పోతే వచ్చే అనారోగ్య సమస్యల గురించి వివరించారు. పాలు గుడ్లు చిరుధాన్యాలను గర్భిణీ స్త్రీలతో పాటు పిల్లలకు కూడా ఇవ్వాలని వివరించడం జరిగింది. ఆరు నెలలు పూర్తయిన ప్రతి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని మొదలుపెట్టి అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలమృతాన్ని తప్పకుండా తినిపించాలని ప్రతి నెల బిడ్డను అంగన్వాడి కేంద్రంలో బరువు ఎత్తులను చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గర్భిణీలు తల్లులు ఆయా తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబరు 28 న జాతీయ లోక్ అదాలత్




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 24:** ఈనెల 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మెట్ పల్లి న్యాయస్థానంలో జూనియర్ సివిల్ జడ్జి ఎన్ అరుణ్ ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పెండింగ్ లో ఉన్న కేసులను వీలైనంత తొందరగా కాంప్రమైజ్ చేసుకుని పరిష్కరించుకోవచ్చు అని న్యాయమూర్తి ఎన్ అరుణ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏ పి పి ఓ జి.ప్రణయ్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఏల్మల రాంబాబు సీనియర్ న్యాయవాదులు మగ్గిడి వెంకట నరసయ్య పి సుదర్శన్ ఈ రామిరెడ్డి నల్ల రాజేందర్ కే రాజారెడ్డి రాజేశ్వర్ గౌడ్ ఎస్సైలు మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ కోరుట్ల ఎస్ఐ శ్రీకాంత్ మేడిపల్లి ఎస్ఐ శ్యామ్ రాజ్ సి ఎం ఎస్ పోలీస్ సిబ్బంది న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## పాతర్ల పాడు తిప్పారెడ్డిగూడెం గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరం

పాతర్ల పాడు సబ్ సెంటర్ ఏఎన్ఎం రచ్చ సీత






**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 24** :తిరుమలాయపాలెం మండల పరిధిలోని పాతర్ల పాడు తిప్పా రెడ్డి గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశానుసారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నారు. ఈ సందర్భంగా హెల్త్ సబ్ సెంటర్ ఎఎన్ఎం రచ్చ సీత మాట్లాడుతూ గ్రామ ప్రజలు బిపి షుగర్ పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని కోరారు. అలాగే బిపి షుగర్ ఉన్నవారు ప్రతి నెల మందులు తీసుకుని టైం ప్రకారం తప్పకుండా వాడాలని చెప్పారు. పరిసర ప్రాంతాలు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించి నట్లయితే వ్యాధులకు దూరంగా ఉంటారని ఆమె తెలియజేశారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆకు కూరలు కాయగూరలు ఆహారం తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సీత అనిత ఎం ఎల్ హెచ్ పి ఓ నాగ వేణి ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మన్నె గూడెం జెడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్ మధుసూదన్ రెడ్డి కి భీమారం మండల ఎంఇఓ గా అదనపు బాధ్యతలు



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 24:** జగిత్యాల జిల్లా భీమారం మండలం మన్నె గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గా మండల నోడల్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న యల్ల మధుసూదన్ రెడ్డి ని భీమారం మండల విద్యాధికారి గా పూర్తి అదనపు బాధ్యతలపై నియమిస్తూ పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నరసింహా రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు వెంటనే మండల విద్యాధికారి గా పదవీ బాధ్యతలను చేపట్టాలని తెలిపారు

## ఇచ్చిన మాట ప్రకారం రక్తదానం చేసిన తెలంగాణ టిడిపి నాయకుడు మోత్కూరి రాజేందర్ గౌడ్



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 24 :** ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు నాయుడు అధికారం చేపడితే ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి తన మొక్కు తీర్చుకుంటానని గతంలో నిర్ణయించుకున్నారు ఆ ప్రకారం గానే ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఉన్నన్నీ రోజులు రక్తదానం చేస్తా అని చెప్పారు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన మొదటి రోజు రక్త దానం చేశానని గుర్తు చేశారు మళ్లీ జగిత్యాల జిల్లా కేంద్రంలో నేలవెల్లి బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేసి తన సేవాభావాన్ని చాటుకున్నాడు చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ప్రతి రెండు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తానని మొక్కుకున్న మొక్కును చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నన్నీ రోజులు కచ్చితంగా తీర్చుకుంటానని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మోత్కూరి రాజేందర్ గౌడ్ తెలిపారు రక్తదానం చేసి మనం కొంతమందికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలిపాడు మనం రక్తదానం చేయాలి మనతో పాటు ఇతరులు రక్త దానం చేసే విధంగా ప్రోత్సహించాలని ఈ సందర్భంగా తెలిపారు

## డిప్యూటీ సీఎంగా ఉదయనిధి హింట్స్ ఇచ్చిన సీఎం ఎంకే స్టాలిన్!

తమిళనాడు స్పోర్ట్స్ మినిస్టర్ ఉదయనిధి స్టాలిన్‌కు ప్రమోషన్ లభించబోతున్నది. త్వరలోనే డెప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని సీఎం ఎంకే స్టాలిన్ మంగళవారం హింట్స్ ఇచ్చారు. దీంతో పాటు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై సైతం కీలక వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ, ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవిపై విలేకరుల అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. నిరాశ పడాల్సిన అవసరం లేదని.. మార్పు ఉంటుందన్నారు. ఈశాన్య రుతుపవనాలను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని.. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శితో చర్చించినట్లు తెలిపారు. ఉన్నతాధి కారులతోనూ చర్చలు జరుపుతారన్నారు. అమెరికా పర్యటనలో వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్‌పై స్పందిస్తూ.. పరిశ్రమల మంత్రి టీఆర్‌బీ రాజా ప్రకటన విడుదల చేశారని గుర్తు చేశారు. అదొక శ్వేతపత్రమేనన్నారు. స్టాలిన్ అమెరికా పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 18 కంపెనీలతో రూ.7,616 కోట్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు అమెరికా పర్యటనకు వెళ్లిన స్టాలిన్ రెండుసార్లు క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణపై స్పందించారు. ప్రభుత్వంలో ఉదయనిధి స్టాలిన్‌కు పెద్దపీట వేస్తారని పార్టీలో జోరుగా చర్చ సాగుతున్నది. ఇటీవల ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చే విషయంలో స్టాలిన్ నిర్ణయం తీసుకుంటారని ఇటీవల మంత్రి అన్బరసన్ తెలిపారు. తాజాగా సీఎం స్టాలిన్ వ్యాఖ్యలతో ఉదయనిధికి డిప్యూటీ సీఎం పదవి

## రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో
# అక్టోబర్ 4 న చలో జగిత్యాల కలెక్టరేట్

**షణ్ముఖ వెలుగు జగిత్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 24:** జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సమావేశంలో జగిత్యాల జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన రైతు ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు. అక్టోబర్ 4న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమానికి రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ 2 లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని అలాగే రైతు భరోసా ఎకరానికి రూపాయలు 15 వేలు వెంటనే జమ చేయాలని అన్ని రకాల వరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ప్రకటించాలని కోరుతూ రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా రైతులు వేలాది గా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు



ఐక్యవేదిక అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి రాష్ట్ర రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి కాటి పల్లి ఆదిరెడ్డి బందెల మల్లన్న కొడిపెల్లి గోపాల్ రెడ్డి పిడుగు సందన్న వేములు కరుణాకర్ రెడ్డి నోముల నరసింహారెడ్డి ఇప్ప రాజేందర్ ఎస్ ఎన్ రెడ్డి బద్దం మహేందర్ రెడ్డి రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అంతరిక్ష పరిశోధనల్లో పోటీ వద్దు

**బెంగుళూరు :** ప్రపంచ దేశాలు అంతరిక్ష పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అన్ని దేశాలు కలిసి రోదసి పరిశోధనలు చేస్తే, భూమి మీద సమస్యలు ఉండవన్నారు. సంపద అందరికీ సమానంగా అందకపోవడం వల్లే భూమి మీద సమస్యలు వస్తున్నాయని, ఒకవేళ స్పేస్ ప్రోగ్రాముల్లో దేశాలు పోటీపడితే, ఇలాంటి సమస్యలు అంతరిక్షంలో కూడా వస్తాయన్నారు. ప్రస్తుతం తమిళనాడు లోని కూనూరులో ఆయన నివాసం ఉంటున్నారు. ఇటీవల ఓ మీడియా సంస్థకు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు. హీలియంతో పాటు అరుదైన కొన్ని ఖనిజాలు భూమి మీద అంతరిస్తున్నాయని, వాటి కోసం అంతరిక్షంలోని ఆస్టరాయిడ్స్‌పై భవిష్యత్తులో మైనింగ్ జరిగే అవకాశాలు ఉన్నట్లు శర్మ అంచనా వేశారు. జాతీయ జెండాలను ధరించి అంతరిక్షానికి వెళ్తే, అప్పుడు సమస్యలు అక్కడ కూడా వస్తాయన్నారు. అందుకే స్పేస్ పరిశోధనల్లో కలిసికట్టుగా ఉండాలన్నారు. ఒకవేళ ప్రపంచ దేశాలన్నీ కలిసి అంతరిక్ష పరిశోధనలు చేపడితే, అక్కడ ఉన్న వనరుల్ని భూమికి తీసుకువస్తే, అప్పుడు భూమిపై సమస్యలు తొలిగిపోతాయన్నారు. లేదంటే భూమి మీద ఉన్న పరిస్థితులే అక్కడ కూడా తయారవుతాయన్నారు. శాటిలైట్ టెక్నాలజీలో ఇండియా మంచి స్థితిలో ఉన్నదని, అంతరిక్షంలో ఎక్కువ కాలం మనుషులు జీవించవచ్చు అన్న సమాచారం రష్యా వద్ద ఉన్నదని, అమెరికా వద్ద అత్యాధునిక టెక్నాలజీ ఉన్నదని రాకేశ్ శర్మ తెలిపారు. భారతీయుడిగానో, రష్యన్‌గానో, చైనీస్, అమెరికా పౌరుడిగానో స్పేస్‌లోకి వెళ్లవద్దు అని, భూమి నుంచి వెళ్లిన మనుషులుగా అంతరిక్షానికి వెళ్లాలని, అలాంటి మార్పు రావాలని, ఎందుకంటే భూమి నుంచి వేల కిలోమీటర్ల దూరం వెళ్లి అక్కడ నేను భారతీయుడిని, రష్యన్‌ను, చైనా, అమెరికా దేశస్థుడని చెప్పుకోలేమన్నారు.రాకేశ్ శర్మకు హీరో ఆఫ్ ద సోవియేట్ యూనియన్ అవార్డు దక్కింది. రష్యాకు చెందిన మిగ్-21, మిగ్-23, మిగ్-27 యుద్ధ విమానాలను నడిపినట్లు చెప్పారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధంలో 21 సార్లు మిగ్-21 యుద్ధ విమానాన్ని నడిపినట్లు వెల్లడించారు. మిగ్-21 విమానం నుంచి సురక్షితంగా బయటపడ్డానని, ఎందుకంటే



దాంట్లే అన్నీ సేఫ్టీ ఫీచర్స్ ఉన్నట్లు చెప్పారు.అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడిగా రాకేశ్ శర్మ రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. రష్యాకు చెందిన సోయేజ్ టీ11 వ్యోమనౌక ద్వారా ఆయన సాల్‌యుట్-7 స్పేస్ స్టేషన్‌కు వెళ్లారు. 1982 ఏప్రిల్‌లో ఆయన ఆ ట్రిప్ చేశారు. 8 రోజులు అంతరిక్షంలో ఉన్న రాకేశ్ శర్మ.. ఆ స్పేస్ నుంచి భారత్‌ను ఫోటో తీశాడు. భారరహిత స్థితిలో శరీరంపై ఎటువంటి ప్రభావం పడుతుందన్న కోణంలో యోగా ఎక్స్‌సైజుల ద్వారా స్టడీ కూడా చేశాడు.భారత వైమానిక దళానికి చెందిన రాకేశ్ శర్మతో పాటు మరో పైలెట్ రావిష్ మల్హోత్రా కూడా రష్యాలో శిక్షణకు ఎంపికయ్యారు. కానీ రాకేశ్ శర్మ మాత్రమే నింగిలోకి వెళ్లారు. అనేక అంశాలపై ఆయన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.శిక్షణ కోసం రష్యా వెళ్లిన సమయంలో.. ఆ దేశ భాష అర్థం కాలేదన్నారు. కానీ శిక్షణ కొనసాగుతున్నా కొద్దీ.. రష్యన్ భాషపై పట్టు వచ్చిందన్నారు. ఇక రష్యాలో ఉన్న అతిశీతల వాతావరణాన్ని తట్టుకోవడం కూడా కష్టమైందేనన్నారు. వింటర్ సీజన్‌లో మైనస్ 30 ఉష్ణోగ్రతలో గడపాల్సి వచ్చినట్లు చెప్పారు. సాల్‌యుట్-7 స్పేస్ స్టేషన్ 1971లో తొలిసారి లాంచ్ చేశారు. 1991 వరకు ఆ స్పేస్ స్టేషన్ ఉన్నది. 1982లో రాకేశ్ శర్మ ఆ స్టేషన్‌లో భూమి చుట్టూ రౌండేశారు.అంతరిక్షంలోకి వెళ్లి.. కిందకు చూస్తూ.. భూమి మీద హద్దులు ఏమీ కనిపించవని రాకేశ్ శర్మ తన ఇంటర్వ్యూలో ఓ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# సిద్ధిరామయ్యకు హైకోర్టులో ఎదురు దెబ్బ

**బెంగళూరు :** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ స్కాం కేసులో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు షాకింగ్ న్యూస్ వచ్చింది. ఈ కేసులో కర్ణాటక హైకోర్టు రిలీఫ్ ఇవ్వలేదు. సీఎం సిద్ధరామయ్యపై విచారణకు హైకోర్టు ఆమోదం తెలిపింది. పిటిషన్‌లో పేర్కొన్న వాస్తవాలపై దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని విచారణ సందర్భంగా హైకోర్టు పేర్కొంది. సెప్టెంబర్ 12న కేసు విచారణను పూర్తి చేసిన తర్వాత హైకోర్టు తన నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసులో తనపై దర్యాప్తునకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఇచ్చిన ఆమోదాన్ని సిద్ధరామయ్య ఈ పిటిషన్‌లో సవాలు చేశారు.

### గవర్నర్ విచారణ

మంగళవారం మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసుపై తీర్పును వెలువరిస్తూ గవర్నర్ ఈ కేసును చట్ట ప్రకారం విచారించవచ్చని హైకోర్టు తెలిపింది. జస్టిస్ ఎం నాగప్రసన్నతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరిస్తూ గవర్నర్ స్వతంత్ర నిర్ణయం తీసుకోవచ్చని వెల్లడించింది. గవర్నర్ ఉత్తర్వు మేరకు ముఖ్యమంత్రిని ప్రాసిక్యూట్ చేయాలన్నారు. గవర్నర్ చర్యలో ఎలాంటి లోపం లేదన్నారు. అంతకుముందు సిద్ధరామయ్య తరపున సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ సహా పలువురు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు. గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా హాజరయ్యారు. దీంతో పాటు ఫిర్యాదుదారుల తరఫు



న్యాయవాదులు స్నేహమయి కృష్ణ, టీజే అబ్రహం కూడా తమ వాదనలు వినిపించారు.

### అప్పుడు ఉపశమనం

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్యకు మైసూరులోని ఒక ప్రధాన ప్రాంతంలో ముడా అక్రమంగా 14 ప్లాట్లను కేటాయించిందని ఫిర్యాదుదారులు ఆరోపించారు. ఆ క్రమంలో కర్ణాటక హైకోర్టు ఆగస్టు 19న ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో సిద్ధరామయ్యకు తాత్కాలిక ఉపశమనం కలిగించింది. దీంతో పాటు బెంగళూరులోని ప్రత్యేక కోర్టు తదుపరి విచారణను వాయిదా వేయాలని, గవర్నర్ ఇచ్చిన ఆమోదానికి అనుగుణంగా తొందరపాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణంలో కర్ణాటక ముఖ్యమంత్రి కె. సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి “చర్చల” తర్వాత అనుమతి లభించిందని ఆగస్టు 31న కర్ణాటక గవర్నర్ కార్యాలయం హైకోర్టుకు తెలిపింది.

### నిరసన

కానీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ప్రాసిక్యూట్ చేయడానికి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు అనుమతి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ ఆగస్టులో కర్ణాటక ప్రభుత్వ మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ‘రాజ్‌భవన్ చలో’ నిరసన చేపట్టారు. గవర్నర్ వివక్షాపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తూ, అనేక ఇతర కేసులు కూడా గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అయితే వాటిపై ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఇదిలా ఉండగా, ఆరోపించిన ముడా కుంభకోణంపై పత్రాలతో పాటు వివరణాత్మక నివేదికను అందించాలని గవర్నర్ గెహ్లాట్ గత వారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి షాలినీ రజనీష్‌ను కోరారు.

### వాయిదా

ఈ నేపథ్యంలో కర్ణాటకలో భూ కేటాయింపుల కుంభకోణంలో సీఎం సిద్ధరామయ్యకు గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. దీంతో గవర్నర్ ఉత్తర్వులను సీఎం సిద్ధరామయ్య హైకోర్టులో సవాల్ చేశారు. విచారణను హైకోర్టు ఆగస్టు 31కి వాయిదా వేసింది. ఆగస్టు 19 మధ్యంతర ఉత్తర్వులను కూడా కోర్టు పొడిగించింది. ఇందులో సీఎం సిద్ధరామయ్యపై వచ్చిన ఫిర్యాదుల విచారణను తదుపరి విచారణ వరకు వాయిదా వేయాలని ప్రత్యేక కోర్టును హైకోర్టు కోరింది.

## శ్రద్ధ వాకర్ తరహాలోనే మహా లక్ష్మి హత్య

**బెంగళూరు :** ఢిల్లీలో శ్రద్ధా వాకర్ తరహాలో బెంగళూరులో మహాలక్ష్మి అనే మహిళ దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.. బెంగళూరు నగరంలోని వయాలికావల్‌లో నివసిస్తున్న 29ఏళ్ల మహిళను దారుణంగా హత్య చేసి 30కి పైగా ముక్కలు చేసి ఫ్రీజర్‌లో దాచారు.. ఆ తర్వాత ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శరీరం ముక్కలుగా నరికి రిఫ్రిజిరేటర్‌లో ఉంచారని.. కుళ్లిపోయిన స్థితిలో శరీర భాగాలు లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను హత్యచేసి.. 30 ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో దాచిపెట్టిన విషయం తెలిసిందే. తాజాగా ఈ కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. ఆమెను హత్యచేసిన వ్యక్తి ఎవరో గుర్తించారు. అతడ్ని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. బెంగళూరు నగర కమిషనర్ దయానంద్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాన నిందితుడ్ని గుర్తించామని చెప్పారు. అతడిది వేరే రాష్ట్రమని అన్న ఆయన.. ఈ కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తు?నట్లు వెల్లడించారు. కేసు దర్యాప్తులో ఉండగా ఇంతకంటే వివరాలను వెల్లడించలేమని ఆయన అన్నారు.హతురాలు మహాలక్ష్మి.. మల్లేశ్వరంలోని ఓ మాల్‌లో పనిచేస్తూ.. భర్తకు దూరంగా ఉంటోంది. అయితే, ఒక వ్యక్తి రోజూ వచ్చి ఆమెను తీసుకెళ్లి.. మళ్లీ దింపుతాడని స్థానికులు ద్వారా పోలీసులకు తెలిసింది. దీంతో అతడే ఈ హత్య చేసి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని గుర్తించడానికి 4-5 రోజుల ముందు హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఫ్రిజ్‌లో మహాలక్ష్మి ఛిద్రమైన అవశేషాలు చూసి కుటుంబసభ్యులు భయాందోళనతో బయటకు పరుగులు తీశారు.అయితే, నిందితుడితో పాటు బాధితురాలిది వేరే రాష్ట్రమని, కర్ణాటకలో ఉంటున్నారని పోలీస్ కమిషనర్ చెప్పారు. కాగా, ఈ కేసుపై కర్ణాటక హోమ్ మంత్రి జి పరమేశ్వర మాట్లాడుతూ.. పోలీసులు ప్రధాన నిందితుడ్ని గుర్తించారని, అతడి సొంత రాష్ట్రం పశ్చిమ బెంగాల్ అని అన్నారు. అలాగే, పూర్తి వివరాలను దర్యాప్తు తర్వాత వెల్లడిస్తామని ఆయన చెప్పారు. అలాగే, నగరంలో మహిళ భద్రత గురించి తీసుకుంటున్న చర్యల గురించి మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ.. ఈ విషయంలో మేము చర్యలు తీసుకుంటున్నామని, దీనిపై మేము అప్రమత్తంగా ఉన్నామని మంత్రి పేర్కొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com